మహనీయాల ఆలోచనలు తీసుకొని యువత ముందుకు...




# బలగం TV
BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం , 16 ఫిబ్రవరి -2025 balagamtv100@gmail.com పేజీలు-4

మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి..





## రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడి గా

# గుండారపు కృష్ణారెడ్డి

### ప్రశాంతంగా రెడ్డి కార్యవర్గ సంఘ ఎన్నికలు..



బలగం టీవీ , సిరిసిల్ల :రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుండారపు కృష్ణారెడ్డి, నల్ల నాగిరెడ్డి ఎన్నికయ్యారు. 9 మంది కార్యవర్గం సభ్యులను ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. జిల్లా కోరు కమిటీ సూచనల మేరకు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుండారపు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాలకు సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశంతో మరికొంతమందిని నామినేట్ చేస్తూ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మహిళా విభాగంలో మడుపు ప్రమోదరెడ్డి, ఉపాధ్యక్షులు పురుషుల విభాగంలో ఎగుమామిడి కృష్ణారెడ్డి, నరెడ్ల రాఘవరెడ్డి కూతురు వెంకట్ రెడ్డి, డబ్బు తిరుపతి రెడ్డి, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లు నియామకమయ్యారు. సంయుక్త కార్యదర్శి మహిళా విభాగంలో దుంద్ర జలజా రెడ్డి, పురుషుల విభాగంలో ముసుకు తిరుపతిరెడ్డి, ఏమిరెడ్డి కనక రెడ్డి, జువ్వెంతుల లక్ష్మారెడ్డి, మంద బాల్ రడ్డి, కోశాధికారిగా ఎద్మల హనుమంత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిళా విభాగంలో బీమా నీలిమారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ 1 లో ప్రేమ్ సాగర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ 2 లో కంది భాస్కర్ రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, ప్రచార కార్యదర్శిలు గా గడ్డం సత్యనారాయణ రెడ్డి, బిచ్చల రాజిరెడ్డి లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గాజా కాల్పుల విరమణ ఒప్పందం..

### మరో ముగ్గురు బందీలు విడుదల



హైదరాబాద్-గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం హమాస్ శనివారం ముగ్గురు ఇజ్రాయెల్ బందీలను విడుదల చేసింది. హమాస్ వారిని రెడ్ క్రాస్ ఏజెన్సీకి అప్పగించింది. ఆ ఏజెన్సీ వారిని ఇజ్రాయెల్ కు తీసుకెళ్లింది. విడుదలైన బందీలలో అలెగ్జాండర్ ట్రోఫనోవ్ (29 ఏళ్ల రష్యన్-ఇజ్రాయెల్), యైర్ హార్న్ (46 ఏళ్ల అర్జెంటీనా-ఇజ్రాయెల్), సాగుయ్ డెకెల్-చెన్ (36 ఏళ్ల అమెరికన్-ఇజ్రాయెల్) ఉన్నారు. ఈ ముగ్గురికి బదులుగా ఇజ్రాయెల్ 369 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. హమాస్ అదుపులో మొత్తం 76 మంది ఇజ్రాయెల్ బందీలు ఉండగా.. వారిలో ముగ్గురు బందీలను విడుదల చేసిన తర్వాత 73 మంది బందీలు అలాగే ఉన్నారు. ఇప్పటివరకు 21 మంది విడుదల ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో హమాస్, ఇజ్రాయెల్ ల మధ్య గాజా కాల్పుల విరమణ ఒప్పందం గత నెలలో అమలులోకి వచ్చింది. ఇందులో భాగంగో హమాస్ తమ మద్ద బందీగా ఉన్న 94 మంది బందీల్లో 33 మంది బందీలను విడుదల చేయనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనాకు చెందిన వారికి జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది. జనవరి 19న ప్రారంభమైన ఈ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా.. హమాస్ 21 బందీలను విడుదల చేయగా.. ఇజ్రాయెల్ 766 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. గడువుల ప్రకారం ఖైదీల మార్పిడితో సహా ఒప్పందాన్ని అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని హమాస్ తెలిపింది. బందీలను విడుదల చేయబోమని బెదిరించిన హమాస్ సోమవారం రోజున హమాస్ శనివారం నాడు బందీలను విడుదల చేయబోమని ప్రకటిం చింది. ఈ క్రమంలో కాల్పుల విరమణ ఒప్పందంపై పలు ప్రశ్నలు తలెత్తాయి. గాజాకు సహాయం చేయకుండా ఇజ్రాయెల్ అడ్డుకుంటోందని పాలస్తీనా సంస్థలు ఆరోపించాయి. అయితే ఇజ్రాయెల్ దానిని ఖండించింది. హమాస్ ప్రకటన తర్వాత శనివారం నాటికి గాజాలో బందీలుగా ఉన్న వారిని విడుదల చేయడంలో హమాస్ విఫలమైతే గందరగోళం ఏర్పడుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు హమాస్ శనివారం మధ్యాహ్నం నాటికి గాజాలోని బందీలను విడుదల చేయకపోతే ఇజ్రాయెల్ తిరిగి తీవ్ర పోరాటాన్నిప్రారంభిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా హెచ్చరికలు జారీ చేశారు. హమాస్ దాడి తర్వాతే యుద్ధం ప్రారంభం 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్ పై దాడి చేసి, 251 మంది బందీలను పట్టుకుని, దాదాపు 1200 మందిని చంపిన తర్వాత యుద్ధం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 48,239 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజాలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల వల్ల గాజాలోని మూడింట రెండు వంతుల భవనాలు దెబ్బతిన్నాయని లేదా ధ్వంసమయ్యాయని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది.

### ఆ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి

# గ్రీన్ సిగ్నల్!



హైదరాబాద్-ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని అధికారులకు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలను షార్ట్ ఫిల్మ్ ద్వారా ప్రచారం చేయాలన్నారు. షార్ట్ ఫిల్మ్ కు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మించాలని ఆదేశించారు. మధ్యతరగతి ప్రజలకు ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్లు నిర్మించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. డిజిటల్ భూసర్వేకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడాలని సూచించారు. ప్రభుత్వ ఆఫీసు భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మరోవైపు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్బీసీ, డిండి, పాలమూరు-రంగారెడ్డి పనుల్లో జాప్యం సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రాజెక్టుల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలన్నారు. నీటి నిల్వల పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



## రేపటి నుంచి తెలంగాణలో

# కులగణన రీ సర్వే..

**• సర్వేలో దాదాపు 3 లక్షల కుటుంబాలకు పైగా తమ వివరాలను నమోదు**



హైదరాబాద్-తెలంగాణ సర్కారు నిర్వహించిన సర్వేలో దాదాపు 3 లక్షల కుటుంబాలకు పైగా తమ వివరాలను నమోదు చేసుకోలేదు. కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. కులగణనలో నమోదు చేసుకోని వారు ఈ నెల 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. కులగణన వివరాల నమోదుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111ను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుంది. ఇప్పటి వరకు కులగణన సర్వేలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పూర్తి వివరాలు ఇవ్వాలి. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, అడ్రస్ తో పాటు పోస్టల్ పిన్ కోడ్ నంబర్ ను తెలియజేయాల్సి ఉంటుంది. ఫోన్ చేసిన వాళ్లు ఇచ్చిన అడ్రస్ ప్రకారం ఎన్యుమరేటర్లు వారి ఇంటికి వెళ్లి కులగణన చేయనున్నారు. మొబైల్ నంబర్ తో సెర్చ్ చేసి సంబంధిత వ్యక్తి పాత డేటా బేస్ లో నమోదు అయ్యారా లేదా అనే వివరాలను పరిశీలించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను స్వీకరించి ఆయా జిల్లా కలెక్టర్లకు ఫార్వార్డ్ చేయనున్నారు. మరోవైపు ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు

# రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట..

### స్పృహ కోల్పోయిన మహిళలు, పలువురికి గాయాలు

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాట చోటు చేసుకుం ది. భారీ సంఖ్యలో ప్రయాణికులు తరలిరావడంతో ప్లాట్‌ఫాం నెంబర్ 14 , 15లో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మహిళలు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. మరో 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.స్పృహ కోల్పోయిన మహిళలకు సీపీఆర్ చేసి సమీపంలోని ఆస్పత్రులకు తరలితంచారు. ఇతర గాయపడిన ప్రయాణికులను కూడా ఆస్పత్రులకు తరలితంచి చికిత్స అందిస్తున్నారు. కాగా, ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున ప్రయాణికులు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు రావడంతోనే తొక్కిసలాట చోటు చేసుకుందని తెలుస్తోంది. ఈ తొక్కిసలాట ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అయితే, రైల్వే అధికారులు మాత్రం ఎలాంటి తొక్కిసలాట జరగలేదని చెబుతున్నారు.టికెట్లు లేని ప్రయాణికులు ఒక్కసారిగా రావడమే ఇందుకు కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు రైల్వే అధికారులు, ఢిల్లీ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్‌లు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించాయి. ఈ ఘటన నేపథ్యంలో రైల్వే స్టేషన్‌కు భారీగా పోలీసులు చేరుకున్నారు. టికెట్లు లేకుండా ప్రయాణికులు ఎలా వచ్చారో తెలుసుకునేందుకు దర్యాప్తు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## బీర్ టిన్స్‌పై బాపూజీ బొమ్మ.. రష్యా కంపెనీ నిర్వాకం

న్యూఢిల్లీ: రష్యాకు చెందిన ఒక బ్రూవరీ కంపెనీ చేసిన నిర్వాకం సంచలనమైంది. ఆ కంపెనీ తమ బీర్ టిన్స్ పై భారత జాతిపిత మహాత్మాగాంధీ ఫోటోను ముద్రించింది. 'మహాత్మ జి' అనే లేబుల్ దీనిపై ఉంది. రష్యా బ్రాండ్ రీవార్ట్ ఈ బీర్లను తయారు చేస్తోంది. ఇందుకు సంబం ధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో రావడంతో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నేత, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నందిని సత్పతి మనుమడు సుపర్నో సత్పతి దీనిపై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ, రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిని దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్లాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. "మోదీజీ... మీ మిత్రుడైన రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్లం డి. గాంధీజీ పేరుతో రష్యా రీవార్ట్ కంపెనీ బీర్లు అమ్ముతోంది" అని సుపర్ణో సత్పతి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్‌పై వెంటనే స్పందనలు వ్యక్తమవుతున్నాయి. గాంధీని అవమాన పరచేలా రష్యా బీర్ కంపెనీ చర్య ఉందంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య తమను దిగ్భ్రాంతికి గురిచేసిం దని, ఇదెంతమాత్రం ఆమోద యోగ్యం కాదని ఒక నెటిజన్ మండిపడ్డాడు. "గాంధీ పేరును వాడుకోవడం ఆపండి..ఆల్కహాల్ బొమ్మతో అమ్ముకోండి" అని మరో యూజర్ ఘాటుగా వ్యాఖ్యా నించాడు. 2019లోనూ ఇజ్రాయెల్‌కు చెందిన ఒక కంపెనీ మద్యం బాటిళ్లపై గాంధీజీ బొమ్మను ముద్రించడం వివాదమైంది. ఇజ్రాయెల్ 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ కంపెనీ ఈ చర్యకు పాల్పడింది. ఈ అంశం భారత పార్లమెంటు ముందుకు రావడం, రాజ్యసభ సభ్యులు తీవ్రఆందోళన వ్యక్తంచేయడంతోసదరు సంస్థ ఆ తర్వాత భారత ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది.

## వృక్షార్చనతో కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుదాం..

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్




బలగం టీవీ, బోయినిపల్లి
వృక్షార్చనతో మాజీ సీఎం కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుదామని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి వృక్షార్చన పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన (హరిత సేన వృక్షార్చన) కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తేదీన ప్రతి గ్రామంలో మూడు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. మన కేసిఆర్ హరిత హారంతో రాష్ట్రా మంతటా మొక్కలు నాటి, రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని ఎంతో కృషి చేశారని అన్నారు. ఇప్పుడు కూడా వారి జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి, 17-02-2025న నాటిన మొక్కలను 9000365000 నంబర్ కు వాట్సాప్ ద్వారా పంపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మం డల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటీ నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమ ల్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గుంటి శంకర్, చిందం రమేష్, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్, బోయిని రాజు,దాసరి సుధాకర్, ఎండి హైమద్ హుస్సేన్, కాపు సంగం అధ్యక్షులు బుర్ర రాజు, దూస మధు, గుర్రం జగన్ గౌడ్, ఎడపెల్లి శ్రీరాము లు, వసల శ్రీనివాస్, కట్ట లింగయ్య, పొత్తూ రి రాజేంద్ర ప్రసాద్, బుర్ర పూర్ణ చందు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి..

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల : జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శని వారం ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం.

**-హౌసింగ్ పిడి చిన్నయ్య వెల్లడి.**



బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వెనుక ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలతోనే నిర్మాణం చేసుకోవచ్చని శనివారం హౌసింగ్ పీడీ చిన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజ నీర్లతో చర్చించి కట్టే విధానంలో స్లాబ్ వేసే విధానంలో మార్పులు తెచ్చామన్నారు. ఐదు లక్షల రూపాయల లోపే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి అవుతుందని దీనికి మోడల్ గా ఇక్కడ ఇల్లును నిర్మించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఒక మోడల్ హౌస్ గా చూపెడతామన్నారు. రేకుల షెడ్డు కింద పూరి గుడిసెలలో ఉండే వాళ్లపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలలోపుఇంటి నిర్మాణం చేసుకోవచ్చన్నారు. హౌసింగ్ డి ఇ భాస్కర్, ఏఈ హమీద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, పట్టణఅధ్యక్షుడుచెన్నిబాబు, బిపేట రాజు, జంకె లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..




బలగం టీవీ , సిరిసిల్ల : గత బిఆరెస్ ప్రభుత్వంలో నిరుద్యోగుల చావు డప్పులు మోగితే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగాలు పొంది పెళ్లి డప్పులు మోగుతున్నాయనికాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ అన్నారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బుర్ర రవితేజ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని, ఎమ్మెల్యే ఎన్నికల్లో నిరుద్యోగులు కొట్టిన దెబ్బకి ఇప్పటికి బిఆర్ఎస్ గువ్వ గుయి మందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 నాటికి ఆరేండ్లలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో 55 143 ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టిందని కేవలం 56 రోజుల్లోనే 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేసిందని అన్నారు. కులాల పునాదుల మీదనే భారత సమాజం నిర్మాణం అయి ఉన్నదని, రాహుల్ గాంధీ ఆశయాల మేరకు కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి నిబద్ధతతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఇది సరిపోదా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని చెప్ప డానికి అని అన్నారు. తెలంగాణ లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతుం దని, కుట్రపూరితంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్లో ఇచ్చింది గుండు సున్నా అని, 8 మంది ఎంపీలను ఇస్తే, ఒక్క ఎంపీ కూడా ఒక పైసా తీసుకురాలేదని అన్నారు. మరి అట్లాంటి బిజెపికి మరో ఎమ్మెల్సీ అభ్యర్థినిస్తే, ఇంటర్మీడియట్ పిల్లలకు అగ్నివీర్ లాంటి ఉద్యోగాలు ఇచ్చి వాళ్ల భవిష్యత్తును బూడిద చేసినట్లుగా, గ్రాడ్యుయేట్లను కూడా అగ్నికి ఆహుతి చేసే ప్రమాదం ఉందని అన్నారు. లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ, కొలువుల జాతర చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ గ్రాడ్యుయేట్లు అందరూ ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి, సీఎం రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ లీగల్ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కన్వీనర్ శేఖర్, వివేక్ , స్పోక్స్ పర్సన్ గొడిశల భగవాన్, బొద్దుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు విశాల్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయాల ఆలోచనలు తీసుకొని యువత ముందుకు...

**ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



బలగం టీవీ, వేములవాడ : మహనీయుల ఆలోచనలను తీసుకొని యువత ముందుకు పోవాలని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం బడి తండా, వేములవాడ పట్టణంలో వేములవాడ నియోజకవర్గ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చిరస్మరణీయమని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడ నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం తరఫున సంతు సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహనీయుడు 286 సంవత్సరాల క్రితం జన్మించి గిరిజనులకు ఒక ఆరాధ్య దైవంగా మారారని, వారు చెప్పిన విధంగా మంచిని స్వీకరించి చెడును విడిచిపెట్టాలని అన్నారు. మహనీయాల ఆలోచనలు తీసుకొని నేటి యువత జీవితంలో ముందుకు పోవాలని, దారి తప్పుతున్న సమాజానికి మహనీ యుల జయంతి ఒక దిక్సూచిగా మారతాయని అన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ముందు ఉం టందని, సంత్ సేవాలాల్ మహారాజ్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పిన ట్లుగా అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వం లో గంజాయి రహిత రాష్ట్రంగా మారడానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయ న అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి..

**పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



బలగంటివి ,రాజన్న సిరిసిల్ల: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ & డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ దొంగ అరెస్టు రిమాండ్‌కు తరలింపు

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట :ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సెల్ఫోన్ దొంగతనానికి గురైందని బాధితుని ఫిర్యాదు మేరకు ఓ దొంగను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన నూకల సాయి వంశీ కడుపునొప్పి తో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శుక్రవారం చికి త్స పొందు తున్నాడు. అదే రోజు రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో 25వేల రూపాయల విలువగల సెల్‌ఫోన్‌ను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని సాయి వంశీ చిన్న నాన్న మందాటి రాము ఫిర్యాదు మేరకు శనివారం ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ లో వాహన తనిఖీ చేస్తుండగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బొడ్డు నిఖిల్ నువ్వు అదుపులోకి తీసుకొని విచారించగాసెల్‌ఫోన్ దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. దీంతోఅతనిని అరెస్టుచేసి రిమాండ్ తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపాడు.

## రెడ్డి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా శాఖ ఎన్నికలు 2025అభ్యర్థుల కేటాయించిన గుర్తులు

ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి - ఆటో
గడ్డమీది ప్రసాద్ రెడ్డి - తాళం
నరెడ్ల రాఘవరెడ్డి - గ్యాస్ స్టవ్
లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి - గౌను
ఉపాధ్యక్షురాలు
భీమ నీలిమారెడ్డి - పలక
మడుపు ప్రమోదరెడ్డి - క్రికెట్ బ్యాట్
సంయుక్త కార్యదర్శి
బిచ్చాల రాజి రెడ్డి - గ్యాస్ సిలిండర్
మస్కు తిరుపతిరెడ్డి - గొడుగు
ఎక్స్క్యూటివ్ నెంబర్-1
కంకణాల శ్రీనివాస్ రెడ్డి - సబ్బు పెట్టె
మడుపు ప్రేమ్ సాగర్ రెడ్డి- బకెట్
ముత్యాల రాజిరెడ్డి - కుండ
ఎక్స్క్యూటివ్ నెంబర్ -2
కంది భాస్కర్ రెడ్డి - బీరువా
కరెడ్ల మల్లారెడ్డి - కుట్టు మిషన్

గుర్తులు కేటాయించాక.. వీరికి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించారు. ఫలితాలు వెల్లడించారు. ఎలాంటి ఎన్నికలు లేకుండా కొంత మందిని నామినేట్ చేశారని రెడ్డి సంఘంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎల్లారెడ్డిపేట సర్పంచ్ బరిలో ఉన్న కృష్ణారెడ్డిని.. రెడ్డి సంఘం అధ్యక్ష పదవికి దింపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికల్లో నిలబ డేందుకు అన్ని సిద్ధం చేసుకున్న సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణా రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కవల్సుకొనే రెడ్డి సంఘం ఎన్నికల్లోకి లాగారా..? కాంగ్రెస్ నాయకుల ట్రాప్ లో కృష్ణా రెడ్డి పడ్డారా అనే చర్చ కూడా నడుస్తుంది. ఎల్లారెడ్డిపేట సర్పంచ్‌గా గెలిచే అవకాశా లున్న గుండారపు కృష్ణా రెడ్డి లక్షల రూపాయల విరాళం ఇచ్చి రెడ్డి సంఘానికి అధ్యక్షుడవ్వడం మైనస్సా, ప్లస్సా అని కూడా చర్చ కొనసాగుతుంది. కాంగ్రెస్ రెడ్డి నాయకులు కృష్ణా రెడ్డికి సపోర్ట్ చేసినట్లే చేసి తమ పార్టీ నాయకుడికి ఎల్లారెడ్డిపేట సర్పంచ్ పదవికి అడ్డులేకుం డా చేసుకున్నారా..? అనే చర్చ కూడా నడుస్తుంది. ఏది ఏమైన కొత్త పాలకవర్గం కొత్త వారిని నామీనేట్ చేసి.. తమ పాలకవర్గం విస్తరింప జేసుకోవడం, ఎన్నికల అధికారి ప్రమేయం లేకుండా ఇది జరగడంతో రెడ్డి సంఘం నాయకులే విమర్శలు చేయడం కొసమెరుపు. రెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతులు... రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవం చేసినందుకు రెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతులు. ఈ ఎన్నిక వెనక ఏ రాజకీయ పార్టీ నాయకుల ప్రమేయం లేదు. ఎన్నికల అధికారి ఆదేశాలు, నిబంధనల మేరకు ఈ ఎన్నికలు జరిగాయి. మా పాలకవర్గం విస్తరించాలన్న ఉద్దేశ్యంతో పాలకవర్గం, కోర్ కమిటి సభ్యులమంతా ఏకాభిప్రాయంతో కొంత మందిని నామీ నేట్ చేశాం. ఎందుకంటే జిల్లాలో వేములవాడ, సిరిసిల్ల ప్రధాన పట్టణా లు ఉన్నాయి కాబట్టే ఈ నామీనేట్ పోస్టులు ఇచ్చాం. రెడ్డి సంక్షేమం కోసం నేను పని చేస్తాను. సంఘ భవనం నిర్మాణం కూడా నా హాయాంలో పూర్తి చేస్తాను.

# రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికల ఏకగ్రీవాలు వివాదస్పదం

- **గుర్తులు కేటాయించాక.. ఎన్నికలయ్యాక.. నామీనేట్ పదవులెంటి..?**
- **రెడ్డి సంఘం అధ్యక్ష ఎన్నికల్లో చక్రం తిప్పిన కాంగ్రెస్ నేతలు..?**
- **కూర అంజిరెడ్డిని పోటీ నుంచి తప్పుకునేలా చేసిన రెడ్డి సంఘం కీలక కాంగ్రెస్ నేతలు**
- **గుర్తులు కేటాయించాక.. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించలేదంటూ.. ఆరోపణలు**
- **ఎన్నికల అధికారి ప్రకటించిన పోస్టులు కాకుండా పదవుల సంఖ్య పెంచడంతో వివాదం**



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు వివాదస్పదంగా మారాయి. కుల సంఘం ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ నాయకులు తెర వెనక కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటి వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సిరిసిల్ల లోకల్ కేబుల్ అధినేత, బలమైన రెడ్డి సంఘం నేత కూర అంజిరెడ్డి ఉన్నారు. కూర అంజిరెడ్డి హాయాంలోనే మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో సిరిసిల్ల బైపాస్ రోడ్డు సమీపంలో కోట్ల విలువైన నాలుగు ఎకరాల స్థలం ప్రభుత్వం ద్వారా సంపాదించి భవన నిర్మాణం చేపట్టారు. భవన నిర్మాణం మధ్యలో ఉండటంతో కూర అంజిరెడ్డి మరోసారి అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. కూర అంజిరెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అతి సన్నిహితంగా ఉండటంతో.. కూర అంజిరెడ్డిని తప్పించేందుకు కాంగ్రెస్ పార్టీలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కీలక నేతలు తెర వెనక చక్రం తిప్పినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లాలో చర్చ నడుస్తుంది. దీంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణా రెడ్డిని తెరపైకి తీసుకువచ్చారు. కృష్ణారెడ్డి బీఆర్ఎస్ కు చెందిన వారు ఐనప్పటికి .. అందరితో కలుపుగొలుగా ఉండటంతో.. కూర అంజిరెడ్డిని తప్పించి ఎలాగైన కృష్ణారెడ్డిని అధ్యక్ష పదవిని అప్పగించాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం నేతతో పాటు ముస్తాబాద్‌కు చెందిన ఓ రెడ్డి సంఘం నేత 'చక్రం' తిప్పినట్లు సమాచారం. భవన నిర్మాణనకు రూ. 36 లక్షలు సంఘానికి ఎవ రు విరాళం ఇస్తే వారు అన్నట్లు సమాచా రం. ముం దుగా కూర అంజిరెడ్డిని అడుగగా.. తాను ఇంత ఇచ్చుకోలేనని.. ఎవరైన ఇచ్చే అవకాశం ఉంటే ఇవ్వండిని ఆయనతోనే చెప్పించి.. తర్వాత కృష్ణారెడ్డి తో ఈ మొత్తాన్ని ప్రకటింపజేసినట్లు సమాచారం. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రెడ్డి సంఘం ఎన్నికల నుంచి మిగతా వారు తప్పుకోవాల్సి వచ్చిం దని సమాచారం. దీంతో మొత్తం 9 పదవులకు గాను అధ్యక్షుడిగా గుండారపు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి మహిళను ఎన్నికల అధికారి పాతూరి మహేందర్ రెడ్డి ఏకగ్రీవం చేశారు. షెడ్యూల్ ప్రకారం గుర్తులు కేటాయించి ఈ నెల 12 న మిగత ఐదు పోస్టులకు ఎన్నికలు జరిపి రెడ్డి సంక్షేమ సంఘం పాలకవర్గం ను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా శనివారం కొత్త పాలకవర్గం తమ పాలక వర్గం లోకి మరికొంత మందిని తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. వేములవాడకు చెందిన ఓ నాయకుడికి ఉపాధ్య పదవితో పాటు ఇతరులకు పాలకవర్గంలో స్థానం కల్పించారు. దీంతో వివాదం మొదలైం ది. ఎన్నికలు జరిగాక.. ఎన్నికల అధికారి పాలకవర్గం ప్రకటించాక మరికొంత మందిని నామీనేట్ చేయడం ఏంటని తంగళ్లపల్లి రెడ్డి సంఘం నాయకులు విమర్శలు ప్రారంభించారు. బలగం టీవీకి ఫోన్ చేసి ఈ విషయాన్ని వివర్శించి రెడ్డి సంఘం పాలకవర్గంలో చోటు చేసుకుంటున్న తీరును ఖండించారు.

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్– తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశా రు. పార్లమెంటులో గురువారం ఆమె మాట్లాడుతూ.. బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ ఇవ్వలేదన్న కాంగ్రెస్ ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాతే అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. అయితే, తాను ఏ పార్టీని నిందించడం లేదన్నారు. ఆ తర్వాత తెలంగాణకు కేటాయించిన నిధులు, అందించిన ప్రత్యేక ప్రాజెక్టుల గురించి వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోడీ సర్కారు దేనని అన్నారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని నిర్మలా సీతారమన్ తెలిపారు. బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు చేశామని కేంద్రమంత్రి తెలిపారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి రూ. 5337 కోట్లు కేటాయించామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 2605 కిలోమీటర్ల జాతీయ రహదారులు వేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క–సారక్క గిరిజన యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేసినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తెలంగాణకు కొత్తగా ఐదు వందేభారత్ రైళ్లను కేటాయించినట్లు చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద 2 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణలో 1.2 లక్షల జన్ ధన్ యోజన ఖాతాలు తెరిచామని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విభజనకు ముందు తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం అని.. విభజన అనంతరం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. గురువారం నాడు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అడ్డుకున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో స్పందించిన నిర్మలా సీతారామన్.. కాంగ్రె స్ ఎంపీల వ్యాఖ్యలను ఖండించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపట్లేదని స్పష్టం చేశారు.తెలంగాణకు రెండు భారీ ప్రాజెక్టులు మంజూరు చేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, మెదక్ జహీరా బాద్‌లో ఇండస్ట్రియల్ నోడ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన విషయం వాస్తవం అని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. తెలంగాణ అప్పుల విషయంలో ఏ పార్టీని నిందించట్లేదన్నారామె. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంపై వివక్ష చూపట్లేదన్నారు. బడ్జెట్‌లో ఏ ఒక్క రాష్ట్రానికి పెద్దపీట వేయట్లేదన్నారు. బడ్జెట్‌కు ముందు అన్ని రాష్ట్రాలను సంప్రదిస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో సుదీర్ఘంగా చర్చిస్తున్నామన్నారు. బీబీనగర్‌లో ఎయిమ్స్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. 2014 నుంచి తెలంగాణలో 2,605 కిలోమీటర్ల మేర హైవేల నిర్మాణం చేపట్టాం. భారత్‌మాల కింద 4 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు నిర్మించాం. ఈ ఏడాది తెలంగాణలో రైల్వేకు రూ.5,337 కోట్లు కేటాయించాం. ఎర్రుపాలెం–నంబూరు, మల్కన్‌గిరి–పాండురంగాపురం మధ్య కొత్త రైల్వేలైన్లు చేపట్టాం. 2014 నుంచి 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వేట్రాక్‌లు నిర్మించాం. తెలంగాణకు ఐదు వందేభారత్ రైళ్లు మంజూరు చేశాం' అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.



## ఇంటింటి సర్వే అంటూ మొత్తం దోచేసిన దొంగలు.. పోలీస్ యూనిఫాంలో వచ్చి..!

ఖమ్మం జిల్లా వైరా పట్టణం సుందర య్యన గర్లో ఖమ్మంలో పట్టపగలే దొంగలు బరితెగించారు. ఇంటింటి సర్వే చేస్తున్నా మంటూ ఇం ట్లోకి చొరబడిన ఉన్నదంతా దోచుకెళ్లారు. అంతేకాదు ఓవ్యక్తి పోలీస్ యూనిఫాం వేసుకోగా తనవెంట ఉన్న వాళ్ల ంతా ప్రభుత్వ అధికారుల మంటూ నమ్మించి బంగారు ఆభర ణాలు, నగ దు ఎత్తుకెళ్లారు. ఘటన ఖమ్మం జిల్లా వైరా పట్టణం సుం దరయ్యనగర్లో జరగగా ఇందుకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సుందరయ్యనగర్ లో నివాసముంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శీలం యుగేంధర్ రెడ్డి ఇంట్లోకి మధ్యాహ్నం 12 గంటల సమయంలో దొంగలు ప్రవేశించారు. అందులో ఒక వ్యక్తి పోలీస్ యూనిఫాంలో ఉండటంతో ఎవరికీ అనుమానం రాలేదు. ఇక ఇంట్లో ఒంరిగా ఉన్న యుగేంధర్ రెడ్డి తల్లి వెంకటమ్మను తాము సర్వే కోసం వచ్చామని, వివరాలు తెలపాలని కోరారు. ఒకపక్క వివరాలు అడుగుతూనే మరోపక్క కొందరు నెమ్మదిగా పనిలో దిగిపోయారు. కాసేపటికి వెంకటమ్మకు మత్తుమందు ఇచ్చి నోటిని, చేతులను ప్లాస్టర్ తో చుట్టేశారు. ఆమె చేతికున్న బం గారు గాజులు, మెడ గొలుసు, చెవిదిద్దులు కూడా లాక్కున్నారు. అనంతరం ఇంట్లోని బీరువాలో ఉన్న 15తులాల బంగారం, పదివేల రూపాయల నగదు దోచుకెళ్లారు. మత్తునుంచి తేరుకుని ప్లాస్టర్ ను తొలగించేందుకు వెంకటమ్మ ప్రయత్నిస్తున్నపుడే కోడలు లలిత ఇంటికి చేరుకుంది. వెంటనే ఇంట్లో దొంగలు పడ్డారని, బంగారం దోచుకెళ్లారని చెప్పడంతో ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించింది. శీలం యుగేంధర్ రెడ్డి కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. యుగేంధర్ రెడ్డి సతీమణి లలిత వైరా పట్టణం లోని స్థానిక ప్రైవేటు పాఠశాలలో టీచర్ గా పనిచేస్తోంది. చోరీ సమయంలో కొడుకు, కోడలు లేకపోవడంతో వృద్ధురాలు ఒంటరిగా ఉండటం చూసి దొంగలు ఇలా చేశారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఘటనాస్థలికి చేరుకున్న లాఅండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ రావ్, వైరా ఏఎస్పీ రెహమాన్ క్లూస్ టీం సహాయంతో విచారణ చేపట్టారు. దొంగలు వైట్ కలర్ మారుతి స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చినట్లు అనుమానిస్తున్నారు. దొంగతనం అనంతరం తిరిగి వచ్చిన కార్లో వెళ్లిపోయినట్లు అంచనా వేస్తున్నారు. మిట్టమధ్యాహ్నం దొంగలు మత్తుమందు ఇంచి చోరీకి పాల్పడటంతో స్థానికులు భయాందోళనకు గురైనట్లు చెబుతున్నారు.

## వన దేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క

మినీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా తాడ్వాయి మండలం బయ్యక్క పేట గ్రామములో జరిగిన సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతరకు హాజరై తల్లులకు మొక్కులు చెల్లించుకున్నా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ జాతర వైభవంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని చిన్న జాతరలకు రాష్ట్ర ప్రభుత్వం కావలసిన నిధులు ఇవ్వడం జరుగుతుంది అని వచ్చే జాతర వరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని మంత్రి గారు అన్నారు. మంత్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయం సంస్థ ఛైర్మన్ బానోత్ రవి చందర్‌తో కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## టీడీపీ ప్రభుత్వంతో కుమ్మక్కై వంశీని అరెస్ట్ చేశారు : అంబటి రాంబాబు

హైదరాబాద్– 2022లో టీడీపీ ఆఫీస్‌మీద దాడికేసులో కంప్లైయిట్ ఇచ్చిన సత్యవర్ధన్ అనే వ్యక్తి. ఇటీవలే మేజిస్ట్రేట్ ముందు అది పోలీసులు బలవంతంగా ఇప్పించిన ఫిర్యాదు అని చెప్పాడు. సాక్షి సం తకం పెట్టమని పిలిచి, పోలీసులు రాసుకున్న కంప్లైంట్ పై తనతో సంతకం పెట్టించు కున్నారని జడ్జిముందు తెలియజేశాడు. టీడీపీ ప్రభుత్వం దొంగకేసుపెట్టించిన విషయం బయటకు రావ డంతో మళ్లీ సత్యవర్ధన్ కుటుంబ సభ్యులను బెదిరించి వంశీపై ఓ తప్పుడు కేసు పెట్టించారు. వల్లభనేని వంశీ మీద చంద్రబాబు, లోకేష్ కక్షపెట్టుకుని దాడులు చేయించారు. ఇప్పుడు తప్పుడు కేసు బనాయిస్తున్నారు.పోలీసులు,టీడీపీ ప్రభుత్వంతో కుమ్మక్కై వంశీని అరెస్ట్ చేశారు. పో లీసులు వంశీతో ఆయన భార్యను,వారి లాయర్‌నుకలవనీయలేదు. దీనిపై డీజీపీ గారికి కంప్లైం ట్ ఇవ్వాలనిప్రయత్నిస్తున్నాం. శాంతిభద్రతలు కాపాడాల్సిన ఉన్నతాధికారులు అందుబాటులో లేరు.

## వంశీ అరెస్ట్‌తో రూటు మార్చిన వైసీపీ నేతలు..!!



హైదరాబాద్– వల్లభనేని వంశీ అరెస్ట్ రాష్ట్రంలో సంచలనంగా మారుతోంది. వంశీ అరెస్ట్ తో వైసీపీ నేతలు ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగిందని పార్టీ నేత లు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వంశీని వేధిస్తున్నారని... కోర్టుకు వెళ్లి రక్షణ పొందుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు వంశీ పైన రాజకీయంగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వంశీ అరెస్ట్ వ్యవహారం కొత్త మలుపులు తీసుకుంటోంది. వంశీ అరెస్ట్ చేసిన పోలీసులు సుదీర్ఘంగా విచారణ చేస్తున్నారు. అటు గన్న వరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో 35 మందిని కోర్టు ముందస్తు బెయిల్ రద్దు చేసింది. వంశీ అరెస్ట్ తో ఉమ్మడి క్రిష్ణా జిల్లా వైసీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేసారు. ఇక, స్టేషన్ వద్ద తన భర్తను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పడం లేదని వంశీ భార్య పంకజశ్రీ ఆందోళన వ్యక్తం చేసారు. పోలీసులు వివరాలు ఏమీ చెప్పడంలేదని.. లోపల ఏం జరుగుతుందో తెలియడం లేద న్నారు. ఏ కేసులో అరెస్ట్ చేశారో చెప్పడం లేదని.. ఎఫ్ఆర్ కాపీ కూడా ఇవ్వడం లేదని వంశీ భార్య ఆవేదన వ్యక్తం చేసారు. తన భర్తను చూసేందుకు లోపలికి పంపాలని పంకజశ్రీ కోరారు. వల్ల భనేని వంశీని అక్రమంగా అరెస్ట్ చేశారని అంబటి రాం బాబు ఆరోపించారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసేందుకు డీజీపీ అపా యింట్‌మెంట్ కోరగా, ఆయన మమ్మల్ని రమ్మని చెప్పి కలవకుండా అవమానపరిచారని పేర్కొన్నారు. వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదన్నారు. తప్పుడు కేసు పెట్టి ఇరి కించారని విమర్శించారు. వంశీ టీడీపీ నుంచి వైయస్ఆర్‌సీపీలోకి రావడం వల్ల చంద్రబాబు, లోకేష్‌లు కక్ష గట్టారని ఆరోపిం చారు. ఎన్నోసార్లు అరెస్ట్ చేయాలని ప్రయత్నించినా వంశీ కోర్టుకు వెళ్లి ప్రొటక్షన్ తెచ్చుకున్నారని గుర్తు చేసారు. ఇవాళ అక్రమ కేసులో వంశీని అరెస్టు చేశారని అంబటి ఆరోపించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉందన్నారు.సుప్రీంకోర్టు నిబం ధనలను పోలీసులు పాటించడం లేదని వంశీ తరఫు లాయర్ చిరంజీవి అన్నా రు. వల్లభనేని వంశీ అరెస్ట్ చెల్లదని.. ఆయనను కావాలనే అరెస్ట్ చేశారన్నారు. ఏం కేసులు పెట్టారో తెలియటం లేదన్నారు. పోలీస్ స్టేషన్‌లో వంశీ లేరని అబద్ధాలు చెబుతు న్నారు, ఎవరు ఫిర్యాదు చేశారని ప్రశ్నించారు. కేసు ఎందుకు పెట్టారో చెప్పడం లేదన్నారు. వంశీ లాయర్‌నని చెప్పినా లోపలకి అను మతించడం లేదని వివరించారు. పూర్తిగా రెడ్ బుక్ రాజ్యాంగం ఏపీలో నడుస్తోందని వ్యాఖ్యానించారు. వంశీ చాలా ధైర్యంగా ఉన్నారని చెప్పారు. తప్పుడు కేసులతో వంశీని ఎవరూ ఏం చేయలేరని అడ్వకేట్ చిరంజీవి పేర్కొన్నారు.

## రుణం కట్టలేదని.. ఇంత దారుణమా..: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్ర భుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ (X) వేది కగా తీవ్రస్థాయిలో కామె ంట్స్చే శారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దా రు ణంగా వ్యవహరిం చారని.. రుణం కట్టలేదని.. ఇంత దారుణ మా. .అంటూ కేటీఆర్‌మండిపడ్డారు.నాటి కాంగ్రె స్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలే దని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కె ళ్లే దుస్థి తి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వాజాలు, కరెంట్ మో టర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

పాడేరు, ఫిబ్రవరి 13 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత ఆదేశించారు. ఏలూరు నుంచి గురువారం జిల్లా కలెక్టర్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ఎన్నికలకు పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. కంట్రోల్ రూం ఏర్పటు చేయాలని సూచించారు. ఎన్నికల పీవోలు, ఏపీవోలను నియమించారా?, లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల అధికారులకు, సిబ్బందికి, సూక్ష్మ పరిశీలకులకు ఎన్నికల నిర్వహణపై తగిన శిక్షణ అందించాలని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఈ నెల 18, 24 తేదీల్లో అధికారులు, సిబ్బందికి శిక్షణ నిర్వహిస్తామని కలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్ తెలిపారు. ఈ నెల 20న సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ ఇస్తామని, ఎన్నికల కోసం 14 మంది నోడల్ అధికారులను నియమించామని ఆయన చెప్పారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే. అభిషేక్‌గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత, గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, నోడల్ అధికారులు జిల్లా వ్యవసా యాధికారి ఎస్‌బీఎస్ నంద్, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా పౌర సరఫరాల శాఖ డీఎం బి.గణేశ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎంబీ అప్పారావు, సూపరింటెండెంట్ నాగరాజు పాల్గొన్నారు.



## అడవుల రక్షణ మనందరి బాధ్యత



వెల్దుర్తి, ఫిబ్రవరి 13 : అడవులను రక్షించుకోవడం మన బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి విజయ్ కుమార్ అన్నారు. గురువారం రామళ్లకోట గ్రామం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు అవగామన కల్పించారు. జీవకోటికి ప్రాణ వాయువు చెట్లనే ద్వారానే అందుతోంద న్నారు. చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తుండడంతో ఓజోన్ పొర దెబ్బతింటోం దన్నారు. వేసవిలో అడవులు కార్చిచ్చు కు గురై వణ్యప్రాణాలు, చెట్లు అగ్నికి ఆహుతవుతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు. అడవులకు పర్యావర ణానికి హానిచేసే వారి సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థుల తో పాఠశాల నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఓబులేశు,శకుంతల, రామచంద్రుడు పాల్గొన్నారు.

## జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదు



డాక్టర్ నర్సింహులు

పాడేరురూరల్, ఫిబ్రవరి 13 : జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాధి లేదని, కోడి మాంసం, గుడ్లుపై ఎటువంటి అపోహ లు పడవద్దని ప్రజలకు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ సీహెచ్ నర్సింహులు సూచించారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లాలోని పశువైద్యాధికారులకు గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడిగుడ్లు, మాంసం విషయంలో బర్డ్‌ఫ్లూపై ప్రజల్లో అనుమానాలను పశు వైద్యులు నివృత్తి చేయాలన్నారు. జిల్లాలో కోళ్లలో ఎటువంటి అసాధారణ మరణాలు నమోదు కాలేదని నిర్ధారిం చామన్నారు. ముందస్తు వ్యాధి నిరోధక చర్యల్లో భాగంగా జిల్లాలోని కోళ్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కోళ్ల రవాణా విషయంలో స్థానిక చెక్ పోస్టు సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. కోడిగుడ్లు, మాంసం బాగా ఉడికించి వినియోగించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని చెప్పారు.

## గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టండి




హైదరాబాద్, ఫిబ్రవరి 13 అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్ల, గురుకులాల అద్దె బకాయిలు వీదు వెంటనే చెల్లిస్తాం, ప్రతిపాదనలు తీసుకురా వా లని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఫ్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకు లాల్లో మరమ్మతులు చేపట్టాలి, కిటికీలు, ప్రధాన ద్వారాలు కూడా దోమతెరలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయిస్తామని మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్లు తెలిపారు. బీసీ స్టడీ సెంటర్లు ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఉండాలని డిప్యూ టీ సీఎం ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్ను అనుసరించి స్టడీ సెంటర్లలో కోచింగ్ నిర్వహించాలని కోరారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షల పైన దృష్టి సారించాలని ఆదేశించారు. గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశం పెట్టడం మూలంగా ఉపాధి లభించే అవకాశం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. రెగ్యులర్ కోర్స్ తో పాటు ఒక కోర్స్ ఒకేషనల్ కోర్సులకు కేటాయించాలని.. అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటున్న నేపథ్యంలో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు.ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు.. వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఆర్టీసీ ఆస్తులు.. నిర్వహణ, ఆదాయ వనరులపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్,ఆర్టీసీ ఎండి సజ్జనార్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీపై కూటమి నేతలు సంచలన కామెంట్లు

గన్నవరం: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అరెస్టుపై కూటమి నేతలు ఒక్కొక్కరిగా స్పందిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన మూకలకు చంద్రబాబు సర్కార్‌లో చట్టప్ర కారం శిక్షపడుతోందని చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే వంశీ అరాచకాలకు అంతే లేకుండా పోయిందని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఆరోపించారు. అప్పటి ముఖ్య మంత్రి జగన్ అండదండలతో వంశీ రెచ్చిపోయారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై వల్లభనేని వంశీ దుర్భాషలాడారని మంత్రి వాసంశెట్టి ధ్వజమెత్తారు. ఆయనకు జైలే సరైన స్థానం అంటూ ఆగ్రహించారు. మానవ జన్మకే మచ్చ తెచ్చిన వంశీకి, రెచ్చిపోతున్న అతని అనుచరులకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏపీలో వైసీపీ మూకలు అరాచక చర్యలకు పాల్పడ కుండా పోలీసులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జగన్‌తో కలిసి విధ్వంసం సృష్టించిన వంశీ జైల్లోనే ఉండాలని చెప్పుకొచ్చారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేయించి విధ్వంసం సృష్టించిన వంశీకి తగిన బుద్ధి చెప్పాలని మంత్రి అన్నారు. దోచుకున్న కోట్ల రూపాయలు కక్కిస్తామని చెప్పుకొచ్చారు. వంశీ చేతుల్లో కిడ్నాప్‌కు గురైన సత్యవర్ధన్ కుటుంబసభ్యులకు తగిన న్యాయం జరగాలని ఆకాంక్షించారు. వైసీపీలో ఇలాంటి వారెందరో ఉన్నారని, వారిని గుర్తించి మరోసారి అరాచకాలకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలకు తావులేదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రజల ఎదురుచూపులు త్వరలో నెరవేరుతాయని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుడివాడ దుర్మార్గాలు, అవినీతిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. తప్పు చేసిన వారు కూటమి ప్రభుత్వంలో తప్పించుకోలేరని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజల ఎదురుచూపులు నేడు ఫలించాయని, దుర్మార్గుడు వల్లభనేని వంశీ అరెస్టు అయ్యారంటూ సంచలన కామెంట్లు చేశారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని నేరాలు చెయ్యడం వైసీపీ మూరత్వానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి దృశ్యాలను ప్రజలందరూ కల్లారా చూశారని తెలిపారు. అయినా సిగ్గు లేకుండా సినిమాల్లో మాదిరి బాధితుడిని కిడ్నాప్ చేసి భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని ఎమ్మెల్యే మండిపడ్డారు. అరాచక వాదులపై సత్వర చర్యలు తీసుకోవడం అభినందనీయమని పోలీసులను కొనియా డారు. చట్ట ప్రకారమే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. అన్యాయాలు చేసిన వారిపై ఆధారాలతోనే పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వైసీపీ హయాంలో గుడివాడ మట్టిదోపిడి,భూముల ఆక్రమణ వంటి అంశాలపై విచారణ జరుగుతోందని వెల్లడించారు.గుడివాడ అరాచకాలు, అవినీతిపై త్వరలోనేచర్యలుప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాము చెప్పుకొచ్చారు.



balagamtv100@gmail.com




# 'దబిడి దిబిడి' స్టెప్పులపై ఊర్వశి లేటెస్ట్ కామెంట్స్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన రీసెంట్ మూవీ 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర సన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాను దర్శకుడు బాబీ డైరెక్ట్ చేశాడు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు థమన్ సంగీతం అందించాడు. ఇక ఈ సినిమాలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌటేలా తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు.ఇక ఈ సినిమాలో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా పై 'దబిడి దిబిడి' అనే మాస్ సాంగ్ ఉంది. అయితే, ఈ సాంగ్‌లోని స్టెప్స్‌పై ఇటీవల సోషల్ మీడియాలో పెద్ద చర్చ సాగింది. బాలయ్య, ఊర్వశి తో చేసిన ఈ స్టెప్పులు అభ్యంతరకరంగా ఉన్నాయంటూ పలువురు కామెంట్స్ చేశారు. ఈ కామెంట్స్‌పై ఊర్వశి రౌటేలా తాజాగా రియాక్ట్ అయ్యింది.ఈ పాటలో తనకేమి అభ్యంతరకరమైన స్టెప్స్ ఉన్నట్లు అనిపించలేదని.. తాను ఈ పాటను ముందుగా రిహార్సల్ చేశానని.. శేఖర్ మాస్టర్‌తో తాను ఇంతకు ముందు కూడా వర్క్ చేశానని ఆమె చెప్పుకొచ్చింది. ఈ పాటలోని స్టెప్పులపై నెగెటివ్ కామెంట్స్ రావడం చూసి తాను షాక్ అయ్యానని ఊర్వశి పేర్కొంది.

# ఎప్పటికీ వాటి జోలికి వెళ్లనంటున్న మెగాస్టార్ చిరంజీవి...

తెలుగు చిత్ర పరిశ్రమలో మెగాస్టార్ చిరంజీవి వ్యవహారం హాట్ టాపిక్ గా నడుస్తోంది. రాజకీయాలకు నేను దూరం అయినా కానీ.. నా నుంచి రాజకీయాలు దూరం కాలేదు అంటూ ఆయన సినిమాలో ఓ డైలాగ్ ఉంది. అయితే ఇప్పుడు చిరు పొలిటికల్ గా ఏం మాట్లాడిన కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే చిరంజీవి ఇటీవల చేసిన వ్యాఖ్యలతో ఆయన మళ్లీ పొలిటికల్ గా యాక్టివ్ అవుతారని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఇదే విషయంపై మెగాస్టార్ క్లారిటీ ఇచ్చారు. కళామ్మతల్లి సేవలోనే ఉంటానంటూ కుండ బద్దలు కొట్టారు. దీంతో మరోసారి కీరు రాజకీయాల వ్యవహారం టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయింది. లక్ష్యాలను తమ్ముడు పవన్ నెరవేరుస్తాడు.. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, ఆయన తనయుడు గౌతమ్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఈ సినిమా ఫిబ్రవరి 14న రిలీజ్ కి కానున్న తరుణంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈవెంట్లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో తాను కొందరు పెద్ద నేతలను కలుస్తుండటంతో పలువురికి కొత్త అనుమానాలు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. చాలామందికి డౌట్స్ వస్తున్నాయి.. పెద్ద పెద్ద వాళ్లకు దగ్గరవుతున్నాడు.. అటు వైపు వెళ్తాడా అని... ఇటు వైపు వెళ్తాడా అనే డౌట్ వద్దు అని క్లారిటీ ఇచ్చారు. తన జీవితంలో ప్రత్యక్ష రాజకీయాలకు చోటు లేదని మెగాస్టార్ తేల్చి చెప్పేశారు. ఇకపై సినిమాలకు అతి దగ్గరగా ఉంటూ కళామతల్లి సేవలోనే మరిన్ని మంచి సినిమాలు చేస్తానని మెగాస్టార్ చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. తాను ఎంత మంది పెద్దలను కలిసినా సినిమా రంగానికి అవసరమైన సహకారం కోసమేనని స్పష్టం చేశారు. తన లక్ష్యాలు, సేవాభావాన్ని తమ్ముడు పవన్ కళ్యాణ్ నెరవేరుస్తారని చెప్పారు. అంతకు ముందు.. ఇక అంతకు ముందు మెగాస్టార్ చిరంజీవి.. విశ్వక్ సేన్ 'లైలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చేసిన కామెంట్స్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ప్రజారాజ్యం పార్టీ జనసేనగా రూపాంతరం చెందిందని.. ఇక అంతా జనసేనే అంటూ చెప్పారు. అలానే జై జనసేన అంటూ నినాదం చేయడం చర్చనీయాంశం అయ్యింది. దీంతో చిరు రాజకీయాల్లోకి రీఎంట్రీ ఇస్తారంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మళ్లీ చిరంజీవి రియాక్ట్ అయ్యి వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. అనిల్ రావిపూడితో మూవీ.. ఇప్పటికే ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడితో మూవీ చేయబోతున్నట్టు ప్రకటించారు మెగాస్టార్ చిరంజీవి. మరోసారి ఈ మూవీ గురించి మాట్లాడుతూ.. పాలిటిక్స్‌కి వెళ్లిన తర్వాత చాలా ఒత్తిడి అనుభవించాను. నా పరిస్థితి చూసి సురేఖ ఏంటండి మీరు నవ్వడమే మానేశారు అనేది. అప్పుడు ఒక్కటే అనిపించేది. నాలో హాస్యగ్రంథులు దొబ్బేసేయా అని. కానీ తిరిగి సినిమాల్లోకి వచ్చాక నాలో ఆ ఫన్



మళ్లీ వచ్చింది. ఇక అనిల్ రావిపూడి సినిమా స్టోరీ లైన్ విన్నాక మళ్లీ పూర్తిగా హాస్య గ్రంథులు వచ్చేస్తాయి అనే నమ్మకం కలిగిందని తెలిపారు. అనిల్ తో కాంబినేషన్ ఓల్డ్ వైన్ ఇన్ న్యూ బాటిల్ అవుతుందన్నారు.

# బాలీవుడ్‌లో శ్రీలీల దూకుడు.. మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్..?

టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం వరు స సినిమాలతో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. ఆమె ప్రస్తుతం హీరో నితిన్ సరసన 'రాబిన్‌హుడ్', మాస్ రాజా రవితేజ సరసన 'మాస్ జాతర' చిత్రాల్లో నటిస్తోంది. దీంతో ఈ బ్యూటీ బాక్సాఫీస్ దగ్గర వరుస విజయాలను అందుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.ఇక శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ తనయుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి శ్రీలీల ఓ సినిమా చేయనుంది. ఈ సినిమాను త్వరలోనే ప్రారంభించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఇప్పుడు శ్రీలీల మరో బాలీవుడ్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ నెక్స్ట్ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల



నటించబోతుందని బీ-టౌన్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా తన మొదటి సినిమా మొదలు కాకుండానే, రెండో సినిమాకు ఓకే చెప్ప డంతో శ్రీలీల టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. మరి నిజంగానే శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ బాలీవుడ్ చిత్రాల్లో నటించనుందా.. అనేది చూడాలి.

# 'వార్-2'లో తారక్, హృతిక్‌ల డ్యాన్స్ వార్

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'వార్-2' కోసం యావత్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీలో బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో పాటు మ్యాన్ ఆఫ్ మాసెస్ జూ.ఎన్టీ ఆర్ నటిస్తున్నాడు. దీంతో ఈ సిని మాపై అంచనాలు డబుల్ అయ్యా యి. ఇక ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా



జరుగుతోంది.అయితే, ఇటీవల భారీ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ జరుపుకున్న 'వార్-2'లో ఇప్పుడు హీరోల మధ్య డ్యాన్స్ వార్ జరగనుందని తెలుస్తోంది. ఈ సినిమాలోని ఓ డ్యాన్స్ నెంబర్ సాంగ్ షూట్‌కు చిత్ర యూనిట్ సిద్ధమయ్యింది. ఫిబ్రవరి నెలాఖరున ఈ సాంగ్ షూటింగ్ జరగబోతుందని బి టౌన్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి.ఇక డ్యాన్స్‌లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఇద్దరికీ అదిరిపోయే ఫాలోయింగ్ ఉంది. దీంతో ఇప్పుడు ఇద్దరు బెస్ట్ డ్యాన్సర్లు పోటీ పడితే ఎలా ఉండబోతుందో 'వార్-2'లో చూడబోతున్నాం అని అభిమానులు అంటున్నారు. ఇక ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తుంది.

# సిల్లీగా సాగే బోరింగ్ కామెడీ డ్రామా !

విశ్వక్ సేన్ లేడీ గెటప్ వేస్తూ ప్రయోగం చేసిన సినిమా లైలా. కాగా ఈ చిత్రం ఈ రోజు విడుదల అయింది. మరి ప్రేక్షకులను ఈచిత్రంఏమేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం

**కథ :** సోను (విశ్వక్‌సేన్) బ్యూటీ పార్లర్ నడుపుతూ ఉంటాడు. ఆ ఏరియాలో సోను బ్యూటీ పార్లర్ కి ఫుల్ డిమాండ్ ఉంటుంది. అతనితో మేకప్ వేయించుకోవడానికి లేడీస్ తెగ ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి సోను జీవితంలోకి జెన్నీ (ఆకాంక్ష శర్మ) ఎంటర్ అవుతుంది. ఆమెను చూసిన మొదటి చూపులోనే సోను ఆమెతో ప్రేమలో పడతాడు. అయితే, ఆ తర్వాత జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో సోను అమ్మాయిగా గెటప్ వేసుకోవాల్సి వస్తోంది. అసలు సోను ఎందుకు హైడ్ అవ్వాల్సి వస్తోంది ?, ఇంతకీ సోనుకి వచ్చిన సమస్య ఏమిటి ?, ఆ సమస్య నుంచి సోను బయట పడ్డాడా ? లేదా ? అనేది మిగిలిన కథ.

**ప్లస్ పాయింట్స్ :** కథ సెటప్ అండ్ విశ్వక్ సేన్ లేడీ గెటప్, ఆ గెటప్ కారణంగా వచ్చే డ్రామాలోని కామెడీ సీన్స్, లవ్ సీన్స్ పెళ్లి సీక్వెన్స్ బాగున్నాయి. అలాగే సినిమాలో వినోదంతో పాటు కొన్ని ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాలో హీరోగా నటించిన విశ్వక్ సేన్ తన నటనతో, తన బాడీ లాంగ్వేజ్ తో బాగా నటించాడు. సినిమాలో మరో కీలకమైన పాత్రలో నటించిన అభిమన్యు సింగ్ కూడా తన పాత్రకి పూర్తి న్యాయం చేశారు. అభిమన్యు సింగ్ పాత్ర పై వచ్చే కామెడీ సీన్స్ కూడా ఆకట్టుకున్నాయి. హీరోయిన్ ఆకాంక్ష శర్మ తన గ్లామర్ తో అలరించింది. హీరోతో సాగే ఆమె లవ్ అండ్ బోల్డ్ సీన్స్ కూడా బాగున్నాయి. విలన్ గా బబ్లూ పృథ్వీ రాజ్ చాలా బాగా నటించాడు. ఆయన మేనరిజమ్స్ బాగున్నాయి. ప్రధాన పాత్రల మధ్య వచ్చే పంచ్ లు అండ్ కామెడీ టైమింగ్ కూడా అలరిస్తోంది. మిగిలిన కీలక పాత్రల్లో నటించిన నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. మొత్తానికి ఈ సినిమాలో కొన్ని కామెడీ అంశాలు మెప్పించాయి.

**మైనస్ పాయింట్స్ :** సినిమా మెయిన్ పాయింట్‌లో మ్యాటర్ ఉన్నప్పటికీ.. ఆ పాయింట్ కి తగ్గట్టు స్క్రీన్ ప్లే రాసుకో వడంలో దర్శకుడు రామ్ నారాయణ్ కొన్ని చోట్ల తడబడ్డాడు. అసలు ఇలాంటి కాన్సెప్ట్ తీసుకున్నప్పుడు ఆ కాన్సెప్ట్ కి తగ్గట్టు సినిమాని ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తిస్తూ ప్లే ఫుల్ ఫన్ తో సాగితే బాగుండేది. కానీ, సెకండ్ హాఫ్ లో ఉన్న ఇంట్రెస్టింగ్ ఫన్ ఎలిమెంట్స్.. ఫస్ట్ హాఫ్ లో మిస్ అయ్యాయి. ఫస్ట్ హాఫ్ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సినిమాకి మైనస్ అయ్యింది. హీరో హీరోయిన్ల మధ్య కాన్ ఫ్లిక్ట్ ను బిల్డ్ చేసి ఉంటే బాగుండేది. అలాగే లేడీ గెటప్ ఎంట్రీ ఇచ్చాక వచ్చే కొన్ని సన్నివేశాలు పేలవంగా అనిపిస్తాడు. దీనికితోడు లాజిక్స్ కూడా ఎక్కడా కనిపించవు. అసలు ఈ కథలో ఫుల్ కామెడీని మెయింటైన్ చేయవచ్చు. సెకండ్ హాఫ్ నిజంగానే కొన్ని చోట్ల ఫన్ తో సాగింది. ఆ ఫన్ ను కూడా దర్శకుడు సినిమా మొత్తం కంటిన్యూ చేయలేకపోయాడు. ఓవరాల్ గా ఈ లైలా చిత్రంలో ఫన్ ఎలిమెంట్స్ అండ్ బోల్డ్ ఎలిమెంట్స్ ఉన్నా.. పూర్తి స్థాయిలో సినిమా ఆకట్టుకోదు.

**సాంకేతిక విభాగం :**

టెక్నికల్ గా చూసుకుంటే.. సినిమాలో సాంకేతిక విభాగం వర్క్ బాగానే ఉంది. ముఖ్యంగా లియోన్ జేమ్స్ సంగీతం సినిమాకు బాగా ప్లస్ అయింది. అదే విధంగా రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ వర్క్ కూడా సినిమాకి హైలైట్ గా నిలిచింది. ఎడిటర్ సాగర్ దాడీ ఎడిటింగ్ సినిమాకి తగ్గట్టు ఉంది. ఇక ఈ సినిమాలో నిర్మాత సాహు గారపాటి పాటించిన ప్రొడక్షన్ వాల్యూస్ చాలా బాగున్నాయి. రామ్ నారాయణ్ దర్శకత్వం బాగున్నా.. స్క్రిప్ట్ మాత్రం పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేదు.

**తీర్పు :** 'లైలా' అంటూ వచ్చిన ఈ చిత్రంలో మెయిన్ కాన్సెప్ట్, లేడీ గెటప్ తాలూకు కొన్ని ఫన్ ఎలిమెంట్స్ పర్వాలేదు. ఐతే,



రెగ్యులర్ స్క్రీన్ ప్లే, మెయిన్ క్యారెక్టైజేషన్స్ బలహీనంగా ఉండటం, పైగా బోరింగ్ సీన్స్ వంటి అంశాలు సినిమా ఫలితాన్ని దెబ్బ తీశాయి. ఓవరాల్ గా ఈ చిత్రం ఆకట్టుకోలేకపోయింది.

# ఆర్ఆర్ఆర్ బ్యూటీతో నాగ్ అశ్విన్ మూవీ..?

టాలీవుడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో ప్రభా స్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కు సీక్వెల్ కూడా ఉండనుండటంతో కల్కి సీక్వెల్ చిత్రం ఎప్పుడెప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే ఇప్పుడు నాగ్ అశ్విన్ ఆర్ఆర్ఆర్ బ్యూటీ



ఆలియా భట్‌తో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆలియా భట్‌కు ఓ స్టోరీలైన్ చెప్పాడని.. ఆమె ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. కల్కి సీక్వెల్ మూవీ ప్రారంభం కావడానికి సమయం పడుతుండటంతో నాగ్ అశ్విన్ ఈ నిర్ణయం తీసుకున్నాడట.ఇక ఈ సినిమాతో ఆలియా భట్ మరోసారి తన సత్తా చాటేందుకు సిద్ధమవుతుందట. మరి ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.

# ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ లాక్ చేసిన 'అనగనగా'



టాలీవుడ్‌లో తనదైన చిత్రాలతో మంచి ఇమేజ్ తెచ్చుకున్న యాక్టర్ సుమంత్. ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'అనగనగా' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయ్యింది.ఇక ఇప్పుడు ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు తీస్తున్నారో రివీల్ చేశారు. ఉగాది పండుగ సందర్భంగా 'అనగనగా' చిత్రాన్ని ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ చేయబతున్నట్లు మేకర్స్ వెల్లడించారు.దీనికి సంబంధించి వాలెంటైన్స్ డే రోజున ఓ క్యూట్ ఫోటో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# ఓటిటిలో "డాకు మహారాజ్" సర్ప్రైజ్ చెయ్యబోతుందా!

ఈ సంక్రాంతి కానుకగా మన తెలుగు సినిమా దగ్గర రిలీజ్ కి వచ్చిన లేటెస్ట్ హిట్ చిత్రాల్లో నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్ అలాగే ఊర్వశి రౌతేలా ఫీమేల్ లీడ్ లో నటించగా దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కించిన "డాకు మహారాజ్" కూడా ఒకటి. మరి బాలయ్య కెరీర్లో మరో సూపర్ హిట్ గా నిలిచిన ఈ చిత్రం తన కెరీర్లో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే ఈ సినిమా నెల రోజులు దాటేసినప్పటికీ ఇంకా ఓటిటిలో రాలేదు.ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఇందులో సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే డేట్ పై ప్రస్తుతానికి క్లారిటీ లేదు కానీ ఓటిటిలో మాత్రం డాకు మహారాజ్ సర్ప్రైజ్ చేస్తుంది అని ఓ టాక్ వినిపిస్తుంది. మరి, కొన్ని చూడని కొత్త సన్నివేశాలు ఏమన్నా యాడ్ చేస్తున్నారో ఏమో గాని డాకు మహారాజ్ కొత్త వెర్షన్ ఓటిటిలో సందడి చేయనున్నట్టు తెలుస్తుంది. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.